**పత్రికాప్రకటన** **కాకినాడ , జూన్ 8, 2020.**

**-- గ్రామ సచివాలయాల ద్వారా ప్రజా విజ్ఞాపనల స్వీకరణ లోజిల్లా రాష్ట్రంలోనే ప్రధమం.**

**-- సచివాలయాల సేవలు వినియోగించుకునే విధంగా గ్రామ స్థాయిలో అవగాహనా సదస్సులు నిర్వహించాలి.**

**-- నాడు- నేడు పనులు జాప్యం చేస్తే సహించేది లేదు.**

**-- రెస్టారెంట్లు,హోటల్స్ కోవిడ్ -19 నిబంధనలు పాటించకపోతే రద్దు.**

**--- కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి.**

గ్రామ, వార్డు సచివాలయాలలో స్వీకరిస్తున్న ప్రజా విజ్ఞాపనల్లో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

సోమవారం కలక్టర్ తన కార్యాలయం నుండి జాయింట్ కలక్టర్లు జి.లక్ష్మీశ, జి.రాజకుమారి, ఇతర జిల్లా అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సచివాలయం పని తీరు నిరంతరం పర్యవేక్షణ వలన మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం, తహశిల్దార్ కార్యాలయాలు మాదిరిగా సచివాలయాల వ్యవస్థ బలోపేతం చేయవలసివుందన్నారు. సచివాలయాలు అందించే సేవలను గ్రామస్తుల్లో మరింతగా అవగాహన కల్పిస్తే స్థానిక ప్రజానీకానికి మెరగైన సేవలు అందుతాయన్నారు. సచివాలయ ఉద్యోగుల హాజరు తప్పనిసరిగా ఉండాలని, ప్రతిభ కన్బర్చిన వారికి పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత సచివాలయాల వ్యవస్థ పనితీరు ఆశాజనకంగా ఉందన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇప్పటి వరకు 3,52,920 ప్రజా విజ్ఞాపనలు స్వీకరించగా, 1,98,710 విన్నపాలు పరిష్కరించడం ద్వారా జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఎంపిడిఓ,తహసిల్దార్లు సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తే మరింత ఫలితాలు సాధించవచ్చుననీ కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో క్షేత్ర స్థాయి అధికారులకు సూచించారు.

ఉపాధి హామీ పనులు నిర్దేశించిన లక్ష్యాల మేర ప్రతి గ్రామంలో చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులకు కనీస వేతనం రూ.237/- చెల్లించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ పనులు ఎక్కువగాచేసే అవకాశం ఉన్నందున ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని కలక్టర్ ఆదేశించారు. నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా ఎన్నడూ లేని విధంగా లేఅవుట్ పనులు భారీఎత్తున జరుగుతున్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా లబ్దిదారులకు రైస్ కార్డులు, పింఛన్లు, ఆరోగ్య శ్రీ కార్డులు, హౌస్ పట్టాలు అందించే కార్యక్రమం శ్రీకారం చుట్టినందున తగిన విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

కోవిడ్-19కు సంబంధించి ప్రతి కార్యాలయంలోను ప్రత్యేకంగా హ్యాండ్ వాష్ ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ఉండాలని, సమాజిక దూరం పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. లాక్ డౌన్ సడలింపు నేపధ్యంలో దేవాలయాలు, మసీదులు, చర్చీల ప్రవేశం పై ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో అమలుచేసే విధంగా ఆయా శాఖల అధికారులతో పాటు సంబంధిత సంస్థల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. రెస్టారెంట్లు, హోటల్స్ కోవిడ్-19 నిబంధనలు పాటించకపోతే రద్దు చేయాలని మున్సిపల్ కమీషనర్లకు కలక్టర్ ఆదేశించారు. కరోన పాజిటివ్ కేసులు హౌమ్ ఐసొలేషన్ లో ఉండి తగు జాగ్రత్తలు

తీసుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. రాజమహేంద్రవరంలో ముగ్గురు కరోన పాజిటివ్ వ్యక్తులను హోమ్ ఐసొలేషన్ కు అనుమతించడం ద్వారా పూర్తిగా కోలుకున్నారన్నారు. ఆ వ్యక్తుల తల్లిదండ్రులతో పాటు ఇరుగు పొరుగు వారికి పరీక్షలు నిర్వహించగా, ఎటువంటి కరోన లక్షణాలు లేకపోవడం శుభ పరిణామన్నారు. ఏ మాత్రం సందేహమున్నా కరోన టెస్టులు చేయించుకోవాలని, వ్యాధి లక్షణాలు ఉండి దాచడం వలన అనవసరమైన ఇబ్బందులకు గురవుతారని కలక్టర్ తెలిపారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమాన్ని ఆగస్టు 3 నాటికి పూర్తి చేయాలని కలక్టర్ క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశించారు. పనులు చేపట్టడంలో ఒత్తిడి లాంటి అంశాలను లేవనెత్తి, పనుల్లో జాప్యం చేస్తే అలాంటి వారిపై శాఖాపరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలక్టర్ హెచ్చరించారు. ఆగష్టులో స్కూళ్ళు తెరిచే నాటికి పాఠశాలల్లో చదివే  ప్రతీ విద్యార్ధి నూతన అనుభూతి పొందే విధంగా పనులు ఉండాలని క్షేత్ర స్థాయి అధికారులకు కలక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో నాడు- నేడు కార్యక్రమంలో 1,372 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పనులు చేపట్టడం జరిగిందని, వీటిని సామాజిక బాధ్యతగా గుర్తించి అధికారులు పని చేయాలన్నారు.

ఇళ్ళపట్టాల పంపిణీలో భాగంగా ల్యాండ్ లెవిలింగ్ కు సంబంధించిన పనులపై యంపిడిఓలు, తహాశిల్దార్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. లేఆవుట్ లలో రోడ్లు, హద్దుల్లో రాళ్ళు పాతడం లాంటి పనులను వేగవంతం చేయాలని జేసి(ఆర్) జి.లక్ష్మిశ తెలిపారు.

వాహన మిత్ర పధకాన్ని సజావుగా అందించడంలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగస్తులు మంచి పని తీరు కన్పర్చాలని జేసి (డబ్ల్యూ) జి.రాజకుమారి అభినందించారు. ఇదే తరహాలో వైయస్ఆర్ చేదోడు, కాపు నేస్తం, నేతన్న హస్తం పధకాలను సజావుగా నిర్వహించాలని క్షేత్ర స్థాయి అధికారులకు జేసి రాజకుమారి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )